# ద్వితీయోపదేశ కాండము 30వ అధ్యాయము

## దీవెన - శాపము

1 నేను నీకు వినిపించిన యీ సంగతులన్నియు, అనగా దీవెనయు శాపమును నీ మీదికి వచ్చిన తరువాత నీ దేవుడైన
యెహోవా నిన్ను వెళ్లగొట్టించిన 2 సమస్త జనముల మధ్యను వాటనిజ్ఞాపకము చేసికొని, నీ దేవుడైన యెహోవా వైపు తిరిగి, నేడు నేను
నీకాజ్ఞాపించు సమస్తమును బట్టి నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను ఆయన మాట నీవును నీ సంతతివారును వినినయెడల
3 నీ దేవుడైన యెహోవా చెరలోని మిమ్మును తిరిగి రప్పించును. ఆయన మిమ్మును కరుణించి, నీ దేవుడైన యెహోవా ఏ ప్రజలలోనికి
మిమ్మును చెదరగొట్టెనో వారిలోనుండి తాను మిమ్మును సమకూర్చి రప్పించును. 4 మీలో నెవరైన ఆకాశ దిగంతములకు వెళ్లగొట్ట
బడినను అక్కడనుండి నీ దేవుడైన యెహోవా మిమ్మును సమకూర్చి అక్కడనుండి రప్పించును. 5 నీ పితరులకు స్వాధీనపరచిన దేశమున
నీ దేవుడైన యెహోవా నిన్ను చేర్చును; నీవు దాని స్వాధీనపరచుకొందువు; ఆయన నీకు మేలుచేసి నీ పితరులకంటె నిన్ను విస్తరింప
జేయును. 6 మరియు నీవు బ్రదుకుటకై నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను, నీ దేవుడైన యెహోవాను ప్రేమించునట్లు నీ
దేవుడైన యెహోవా తనకు లోబడుటకు నీ హృదయమునకును నీ సంతతివారి హృదయమునకును సున్నతి చేయును. 7 అప్పుడు నిన్ను
హింసించిన నీ శత్రువుల మీదికిని నిన్ను ద్వేషించినవారి మీదికిని నీ దేవుడైన యెహోవా ఆ సమస్త శాపములను తెప్పించును. 8 నీవు
తిరిగి వచ్చి యెహోవా మాట విని, నేను నేడు నీ కాజ్ఞాపించు ఆయన ఆజ్ఞలన్నిటిని గైకొనుచుందువు. 9 మరియు నీ దేవుడైన యెహోవా
నీ చేతి పన్నులన్నిటి విషయములోను, నీ గర్భ ఫలవిషయములోను, నీ పశువుల విషయములోను, నీ భూమి పంట విషయములోను
నీకు మేలగునట్లు నిన్ను వర్ధిల్లజేయును. 10 ఈ ధర్మశాస్త్ర గ్రంథమందు వ్రాయబడిన ఆయన ఆజ్ఞలను కట్టడలను నీవు గైకొని, నీ
దేవుడైన యెహోవా మాట విని, నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణాత్మతోను నీ దేవుడైన యెహోవా వైపు మళ్లునప్పుడు యెహోవా నీ
పితరుల యందు ఆనందించినట్లు నీకు మేలు చేయుటకు నీయందును ఆనందించి నీవైపు మళ్లును.

**Deuteronomy 30 :*Mercies promised to the repentant.*** 30:1 And it shall come to pass, when all these things are come upon thee, the blessing and the curse, which I have set before thee, and thou shalt call *them* to mind among all the nations, whither the LORD thy God hath driven thee, 30:2 And shalt return unto the LORD thy God, and shalt obey his voice according to all that I command thee this day, thou and thy children, with all thine heart, and with all thy soul; 30:3 That then the LORD thy God will turn thy captivity, and have compassion upon thee, and will return and gather thee from all the nations, whither the LORD thy God hath scattered thee. 30:4 If *any* of thine be driven out unto the outmost *parts* of heaven, from thence will the LORD thy God gather thee, and from thence will he fetch thee: 30:5 And the LORD thy God will bring thee into the land which thy fathers possessed, and thou shalt possess it; and he will do thee good, and multiply thee above thy fathers. 30:6 And the LORD thy God will circumcise thine heart, and the heart of thy seed, to love the LORD thy God with all thine heart, and with all thy soul, that thou mayest live. 30:7 And the LORD thy God will put all these curses upon thine enemies, and on them that hate thee, which persecuted thee. 30:8 And thou shalt return and obey the voice of the LORD, and do all his commandments which I command thee this day. 30:9 And the LORD thy God will make thee plenteous in every work of thine hand, in the fruit of thy body, and in the fruit of thy cattle, and in the fruit of thy land, for good: for the LORD will again rejoice over thee for good, as he rejoiced over thy fathers: 30:10 If thou shalt hearken unto the voice of the LORD thy God, to keep his commandments and his statutes which are written in this book of the law, *and* if thou turn unto the LORD thy God with all thine heart, and with all thy soul.

## జీవము మేలు - మరణము కీడు

11 నేడు నేను నీ కాజ్ఞాపించు ఈ ధర్మమును గ్రహించుట నీకు కఠినమైనది కాదు, దూరమైనది కాదు. 12 మనము
దానిని విని గైకొనునట్లు, ఎవడు ఆకాశమునకు ఎక్కిపోయి మనయొద్దకు దాని తెచ్చును. అని నీ వనుకొనుటకు అది ఆకాశమందు
ఉండునది కాదు; 13 మనము దాని విని గైకొనునట్లు, ఎవడు సముద్రము దాటి మన యొద్దకు దాని తెచ్చును అని నీవనుకొననేల?
అది సముద్రపు అద్దరి మించునది కాదు. 14 నీవు దాని ననుసరించుటకు ఆ మాట నీకు బహు సమీపముగానున్నది; నీ హృదయ
మున నీ నోట నున్నది. 15 చూడుము; నేడు నేను జీవమును మేలును మరణమును కీడును నీ యెదుట ఉంచియున్నాను. 16 నీవు
బ్రదికి విస్తరించునట్లుగా నీ దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన మార్గములందు నడుచుకొని ఆయన ఆజ్ఞలను కట్టడలను
విధులను ఆచరించుమని నేడు నేను నీకాజ్ఞాపించుచున్నాను. అట్లు చేసినయెడల నీవు స్వాధీనపరచుకొనుటకు ప్రవేశించు దేశములో
నీ దేవుడైన యెహోవా నిన్ను ఆశీర్వదించును. 17 అయితే నీ హృదయము తిరిగిపోయి, నీవు విననొల్లక యీడ్వబడినవాడవై అన్య
దేవతలకు నమస్కరించి పూజించిన యెడల 18 మీరు నిశ్చయముగా నశించిపోవుదురనియు, స్వాధీనపరచుకొనుటకు యొర్దానును

దాటపోవుచున్న దేశములో మీరు అనేకదినములు ఉండరనియు నేడు నేను నీకు తెలియజెప్పుచున్నాను. 19 నేడు జీవమును
మరణమును, ఆశీర్వాదమును శాపమును నేను నీ యెదుటను ఉంచి, భూమ్యాకాశములను మీ మీద సాక్షులుగా పిలుచుచున్నాను.
20 నీ పితరులైన అబ్రాహాము ఇస్సాకు యాకోబులకు ఆయన ప్రమాణము చేసిన దేశములో మీరు నివసించునట్లు యెహోవాయే
నీ ప్రాణమునకును నీ దీర్ఘాయుష్షుకును మూలమైయున్నాడు. కాబట్టి నీవును నీ సంతఆనమును బ్రదుకుచు, నీ ప్రాణమునకు మూలమైన
నీ దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన వాక్యమును విని ఆయనను హత్తుకొనునట్లును జీవమును కోరుకొనుడి.

***Death and life set before them*** 30:11 For this commandment which I command thee this day, it *is* not hidden from thee, neither *is* it far off. 30:12 It *is* not in heaven, that thou shouldest say, Who shall go up for us to heaven, and bring it unto us, that we may hear it, and do it? 30:13 Neither *is* it beyond the sea, that thou shouldest say, Who shall go over the sea for us, and bring it unto us, that we may hear it, and do it? 30:14 But the word *is* very nigh unto thee, in thy mouth, and in thy heart, that thou mayest do it. 30:15 See, I have set before thee this day life and good, and death and evil; 30:16 In that I command thee this day to love the LORD thy God, to walk in his ways, and to keep his commandments and his statutes and his judgments, that thou mayest live and multiply: and the LORD thy God shall bless thee in the land whither thou goest to possess it. 30:17 But if thine heart turn away, so that thou wilt not hear, but shalt be drawn away, and worship other gods, and serve them; 30:18 I denounce unto you this day, that ye shall surely perish, *and that* ye shall not prolong *your* days upon the land, whither thou passest over Jordan to go to possess it. 30:19 I call heaven and earth to record this day against you, *that* I have set before you life and death, blessing and cursing: therefore choose life, that both thou and thy seed may live: 30:20 That thou mayest love the LORD thy God, *and* that thou mayest obey his voice, and that thou mayest cleave unto him: for he *is* thy life, and the length of thy days: that thou mayest dwell in the land which the LORD sware unto thy fathers, to Abraham, to Isaac, and to Jacob, to give them.